TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 57 | 15 గురువారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

దేశం మొత్తం జంతర్ మంతర్‌గా మారుతుంది: సహించబోమన్న ప్రకాశ్ రాజ్

- గతంలో బెంగళూరులో జరిగిన సీజేపీ నిరసనలో తాను కూడా పాల్గొన్నానని వెల్లడి



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలపై ఆంక్షలు విధించడం, కాక్రోచ్ జనతా పార్టీ నేతలను అరెస్ట్ చేయడంపై ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్రంగా స్పందిం చారు. బుధవారంస్, అశుతోష్ రంకాలను పోలీసులు అరెస్టు చేసి, ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టాన్ని మార్చగలరు, నిరసనను ఆపగలరు.

బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

- విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు
- గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన ప్రముఖులు
- ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్న రాష్ట్రపతి
- దర్శనం కోసం వేచి ఉన్న భక్తులను ఆప్యాయంగా పలకరించిన ముర్ము



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న వేళ ఆమె అమ్మవారి సన్నిధికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పర్యటన కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి ఘన స్వాగతం లభిం చింది. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, ఎంపీ వల్లభనేని బాల శౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. ...మిగతా 2 లో...

తీహార్ జైలుకు వెళ్లిన సీజేపీ నేతలకు బాసటగా రాహుల్ గాంధీ

జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన సీజేపీ నేతలకు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ

- అరెస్టులను తీవ్రంగా ఖండించిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- త్రివర్ణ పతాకాన్ని ఎగరేయడం నేరం కాదని వ్యాఖ్య



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపినందుకు అరెస్టయిన కాక్‌రోచ్ జనతా పార్టీ (CJP) నేతలకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతుగా నిలిచారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ జాతీయ జెండాను ఎగురవేయడం నేరం కాదని, ఇందుకోసం యువతను జైల్లో పెట్టడం పిరికిపంద చర్య అని ఆయన తీవ్రంగా విమర్శించారు.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... నిరసన ప్రదేశం కాదని ఇటీవల ప్రకటించిన జంతర్ మంతర్‌లోకి ప్రవేశించారనే ఆరోపణలపై సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదయం వారిని కోర్టులో హాజరుపరచగా... న్యాయస్థానం వారికి ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. గతంలో ఒకసారి అరెస్టయి, శాంతి ఒప్పందం (పీస్ బాండ్)పై సంతకం చేసి విడుదలైన వీరు... ...మిగతా 2 లో...

పండగ వేళ రాజకీయ నిరసనలతో వ్యాపారాలకు దెబ్బ.. రాహుల్‌కు వర్తక సంఘాల అల్టిమేటం!

- ఆందోళనలపై పునరాలోచించాలని రాహుల్ గాంధీకి విజ్ఞప్తి
- మార్కెట్ల రక్షణకు ప్రధాని మోదీ జోక్యం కోరిన వర్తక సంఘాలు
- చట్టబద్ధ వ్యాపారాలకు ఆటంకం కల గకుండా చూడాలని సీజేఐకి లేఖలు
- సాధారణ వ్యాపారంలో 10-20 శాతమే జరుగుతోందని సంఘాల వెల్లడి
- చిన్న వ్యాపారులు, కార్మికుల జీవ నోపాధిపై ప్రభావం పడుతోందని ఆందోళన



కమలంలో ఎమ్మెల్సీ కుస్తీ.. రాంచందర్ రావుకే మొగ్గు?


- తెలంగాణలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలపై బీజేపీ ఫోకస్
- హైదరాబాద్ స్థానం నుంచి బలంగా వినిపిస్తున్న రాంచందర్‌రావు పేరు
- రెండు సీట్లకు పెద్ద సంఖ్యలో పోటీ పడుతున్న ఆశావహులు
- అభిప్రాయ సేకరణ పూర్తి చేసిన కమిటీ .. త్వరలో అధిష్ఠానానికి నివేదిక
- ఒక స్థానాన్ని బీసీ వర్గానికి కేటాయించే యోచనలో పార్టీ నాయకత్వం



తెలంగాణలో జరగబోయే రెండు పట్ట భద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు అభ్య ర్థులను ఖరారు చేసే ప్రక్రియను భార తీయ జనతా పార్టీ (బీజేపీ) ముమ్మరం చేసింది. ఈసారి టికెట్ల కోసం గతం లో ఎన్నడూ లేనంతగా ఆశావహులు పోటీ పడుతుండటంతో, ఎంపిక ప్రక్రి య ఆసక్తికరంగా మారింది. మహ బూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్సీ, పార్టీ సీనియర్ నేత ఎన్. రాంచందర్‌రావు పేరు బలంగా వినిపిస్తున్నప్పటికీ, పలు వురు సీనియర్లు గట్టిగా లాబీయింగ్ చేస్తుండటంతో పార్టీలో ఉత్కంఠ నెలకొంది. ...మిగతా 2 లో...

భారత అంతర్గత విషయాలు మీకెందుకు?: అమెరికన్ సింగర్‌కు అభిజిత్ దీపేక్ కౌంటర్

- సీజేపీకి అమెరికా నుంచి నిధులు వస్తున్నాయన్న గాయని మేరీ మిల్బెన్
- ఆరోపణలను ఖండించిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీపేక్
- మా అంతర్గత విషయాల్లో విదేశీయుల జోక్యం ఎందుకని ఫైర్
- సీజేపీకి వ్యతిరేకంగా నిరసనలు చేయాలని భారత యువతకు మిల్బెన్ పిలుపు
- గతంలోనూ సీజేపీ నిధులపై వచ్చిన ఆరోపణలు, దీపేక్ వివరణ



కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)కి అమెరి కాలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యతిరేకుల నుంచి నిధులు అందుతు న్నాయంటూ అమెరికన్ గాయని మేరీ మిల్బెన్ చేసిన ఆరోప ణలపై ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీపేక్ తీవ్రంగా స్పందించారు. భారతీ యులను అప్రతిష్ఠపాలు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అమెరికన్ల మద్దతు ఎందుకు కోరుతున్నారని ఆయన ప్రశ్నించారు. ...మిగతా 2 లో...

సర్ పై సుప్రీంకోర్టులో ఒవైసీ పిటిషన్

- ఎన్నికల సంఘంపై సుప్రీంకోర్టుకు వెళ్లిన అసదుద్దీన్ ఒవైసీ
- నిబంధనలు పాటించకుండా ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపణ
- ఈ ప్రక్రియపై స్టే విధించాలని కోర్టుకు విజ్ఞప్తి



ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియను ఆయన తన పిటిషన్‌లో సవాల్ చేశారు. నిబం ధనలకు విరుద్ధంగా, ఎలాంటి సరైన ప్రక్రియ పాటించకుండా పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తు న్నారని ఆయన తన పిటిషన్‌లో తీవ్ర ఆరోపణలు చేశారు.ఒవైసీ తరపున న్యాయవాది నిజాముద్దీన్ పాషా వాదనలు వినిపించారు. ఈ అంశంపై దాఖలైన ఇతర పిటిషన్లతో కలిపి తమ పిటిషన్‌ను కూడా గురువారం విచా రణకు స్వీకరించాలని ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృ త్వంలోని ధర్మాసనాన్ని కోరారు. ఈ అభ్యర్థనను పరిశీలిస్తామని, సంబం ధిత కేసులతో కలిపి విచారణ జాబితా లో చేర్చే అంశాన్ని చూస్తామని సీజేఐ తెలిపారు. ...మిగతా 2 లో...



హైదరాబాద్‌లో సమ్మిట్ బిజినెస్ సమ్మిట

రాష్ట్రా భివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను చేస్తామన్న సీఎం
- దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వెల్లడి
- కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలని వ్యాఖ్య

2047వ సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈరోజు 'సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై తమ ప్రభుత్వ దార్శనికతను వివరించారు.ఈ భారీ లక్ష్య సాధనలో భాగంగా 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర ప్రగతి ప్రణాళికలు ఉన్నాయని, ఈ లక్ష్య సాధనకు కేంద్ర, రాష్ట్రాల సహకారం అవసరమని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని... అభివృద్ధి విషయంలో కాదని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం 'జఖ=జ్యూఖా=జు, =ూా=జు' అనే త్రిముఖ వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఐటీ, సేవల కోసం 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ' (జఖ=జు), ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ రంగం కోసం 'పెరీ-అర్బన్ రీజియన్ ఎకానమీ' (గ్రాఖ=జు), మిగిలిన ప్రాంతాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ కోసం 'రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ' (=ూా=జు) జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు.ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని, దీన్ని 10 శాతానికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌కు ఉన్న 400 ఏళ్ల కాస్మోపాలిటన్ సంస్కృతిని గుర్తుచేస్తూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. యువత, మహిళలు పారిశ్రామిక రంగంలోకి ఎక్కువగా రావాలని పిలుపునిచ్చారు. సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతుండగా, ప్రారంభోత్సవంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

TGTEL/26/A5513
వార్తదీపిక

భారత అంతర్గత విషయాలు మీకెందుకు?: అమెరికన్ సింగర్‌కు అభిజిత్ దీప్కే కౌంటర్

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు బుధవారం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు.భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు విదేశీ పౌరులకు ఎవరిచ్చారని అభిజిత్ దీప్కే నిలదీశారు. "మా దేశ సమస్యలను మేమే పరిష్కరించుకోగలం. మా వ్యవహారాల్లో బయటి వ్యక్తుల జోక్యం అవసరం లేదు" అని ఆయన తన పోస్టులో స్పష్టం చేశారు.అంతకుముందు మేరీ మిల్బెన్ 'ఎక్స్' వేదికగా అభిజీత్ దీప్కే, సీజేపీని టార్గెట్ చేస్తూ సంచలన ఆరోపణలు చేశారు. "ప్రధాని మోదీకి, ఆయన నాయకత్వంలో దేశ భవిష్యత్తుకు వ్యతిరేకంగా ఉన్న అమెరికా డోనర్లు సీజేపీకి నిధులు సమకూరుస్తున్నారు" అని ఆమె ఆరోపించారు. సీజేపీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసనలు చేపట్టాలని భారత యువతకు ఆమె పిలుపునిచ్చారు. "భారత గడ్డపై పుట్టి, పెరిగి, చదువుకున్న వారు దేశ ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను కాపాడేందుకు ఉద్యమించాల్సిన సమయం వచ్చింది" అని ఆమె పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా సంప్రదాయవాద నాయకులను లక్ష్యంగా చేసుకునేందుకు ఒక పద్ధతిని అనుసరిస్తారని, అందులో భాగంగానే అమెరికాలో చదువుకున్న వారిని గుర్తించి, వారిలో తీవ్రవాద భావజాలం నింపి, తిరిగి వారి దేశానికి పంపి, గందరగోళం సృష్టించేందుకు నిధులు ఇస్తారని మిల్బెన్ ఆరోపించారు.

సర్ పై సుప్రీంకోర్టులో ఒవైసీ పిటిషన్

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తక్షణమే స్టే విధించాలని ఒవైసీ తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ఫారం-6 దరఖాస్తులకు సంబంధించి మ్యాపింగ్ వంటి నిబంధనలు ఓటర్లకు భారంగా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఇదే అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒవైసీ పిటిషన్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పిటిషన్లన్నింటినీ కలిపి సుప్రీంకోర్టు రేపు విచారించనుంది.

భారత్ ఎదుగుదలను మేమే పరిమితం చేసుకోలేం: ఎస్. జైశంకర్

భారత్‌ను మధ్యస్థ శక్తి అనే వర్ణనను తిరస్కరించిన విదేశాంగ మంత్రి జైశంకర్

మేము మధ్యస్థ శక్తి కాదు, మధ్యలో ఉన్న శక్తి అని వ్యాఖ్య

జనాభా, ఆర్థిక వ్యవస్థ పరంగా ఈ వర్ణన దేశాన్ని పరిమితం చేస్తుందని స్పష్టం

ప్రపంచం ప్రస్తుతం ఆర్థిక ఆంక్షల వంటి 'చోక్ పాయింట్స్'తో నిండి ఉందని విశ్లేషణ

భవిష్యత్తులో దేశాలు తమ బలాబలాలతోనే చర్చలకు వస్తాయన్న జైశంకర్

భారత్‌ను 'మధ్యస్థాయి శక్తి' అని పిలవడం సరికాదని, ఆ నిర్వచనంతో దేశాన్ని పరిమితం చేసినట్లు అవుతుందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. తాము మధ్యస్థ శక్తి కాదని, 'మధ్యలో ఉన్న శక్తి' అని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం 'బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్'లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను మధ్యస్థ శక్తిగా ఎందుకు అభివర్ణించకూడదు అని అడిగిన ప్రశ్నకు జైశంకర్ బదులిస్తూ, "ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా, సుమారు నాలుగు ట్రిలియన్ డాలర్ల జీడీపీతో, భవిష్యత్తులో అపారమైన అభివృద్ధి అవకాశాలు ఉన్న దేశానికి 'మధ్యస్థాయి శక్తి' అనే వర్ణన సౌకర్యంగా ఉండదు. ఆ నిర్వచనంతో మనల్ని మనమే పరిమితం చేసుకున్నట్లు అవుతుంది" అని వివరించారు. ఇతరులకు సాధికారత కల్పించే దేశాలనే మధ్యస్థ శక్తులుగా ప్రధాని మోదీ అభివర్ణించారని, కానీ భారత్ విషయంలో ఈ నిర్వచనం సరిపోదని ఆయన తెలిపారు.ప్రస్తుత ప్రపంచం కేవలం మధ్యస్థాయి శక్తులతోనే కాకుండా ఇతర దేశాలపై ఒత్తిడి తెచ్చే సాధనాలతో నిండి ఉందని జైశంకర్ విశ్లేషించారు. "ఆర్థిక ఆంక్షలు, ఫైనాన్స్ వంటి అంశాలను కూడా ఇప్పుడు అస్త్రాలుగా వాడుకుంటున్నారు. ఇది ప్రపంచాన్ని మరింత సంక్లిష్టంగా మారుస్తోంది" అని ఆయన అన్నారు.భవిష్యత్తులో పోటీ స్వరూపం మారనుందని జైశంకర్ అభిప్రాయపడ్డారు. ప్రతి దేశం తమ బలాలు, వనరులతో చర్చలకు వస్తుందని, పరస్పర అవసరాల ఆధారంగా ఒప్పందాలు ఉంటాయని అన్నారు. "చర్చల్లో ఎవరు ఎక్కడ కూర్చుంటారు, ఎవరు గట్టిగా మాట్లాడతారు అనే విషయాలు మారుతాయి. ఈ మార్పుల గురించి నిరాశావాద దృక్పథం అవసరం లేదు" అని ఆయన భవిష్యత్ ప్రపంచ తీరును అంచనా వేశారు.



101 ఏళ్ల వయసులోనూ కోకాకోలా, స్ట్రైట్ తాగుతాడు.. ఈ చైనా వృద్ధుడి అలవాట్లు తెలిస్తే ఆశ్చర్యపోతారు!

చైనాకు చెందిన లు షిజెంగ్ వయసు 101 ఏళ్లు కోకాకోలా, స్ట్రైట్ తాగడం ఇప్పటికీ ఆయనకు ఇష్టం చేపలు, రొయ్యలు, పీతలను తరచూ తినే అలవాటు సాయంత్రం 5 గంటలకే రాత్రి భోజనం పూర్తి రాత్రి 8 గంటలకు నిద్రపోయి ఉదయం 4 గంటలకు మెలకువ వందేళ్లు దాటినా ఆరోగ్యంగా జీవించాలని చాలామంది కోరుకుంటారు. అందుకోసం ఆహార నియమాలు పాటిస్తారు. చక్కెరకు దూరంగా ఉంటారు. వ్యాయామం, నిద్రకు ప్రాధాన్యమిస్తారు. కానీ చైనాకు చెందిన 101 ఏళ్ల లు షిజెంగ్ అలవాట్లు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ఆయనకు కోకాకోలా, స్ట్రైట్ వంటి శీతల పానీయాలంటే ఎంతో ఇష్టం. సీ ఫుడ్ తరచూ తింటారు. అయినా తన వయసుకు తగ్గట్టుగా ఆరోగ్యంగా ఉండటంతో ఆయన జీవనశైలి ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ కథనం ప్రకారం.. చైనాలోని జెజియాంగ్ ప్రావిన్స్‌లో నివసించే లు షిజెంగ్ ఆహార విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే ఆయన ప్రతి ఐదు రోజులకు ఒకసారి స్థానిక మార్కెట్‌కు వెళ్లి తాజా చేపలు, రొయ్యలు, పీతలు కొనుగోలు చేస్తారు. పంది మాంసం, కూరగాయలూ తీసుకొస్తారు. గత ఏడాది వరకు ఈ ప్రయాణాన్ని స్వయంగా ట్రైసైకిల్‌పై చేసేవారు. అయితే, ఓసారి కిందపడటంతో కుటుంబ సభ్యులు ఆ వాహనం నడపవద్దని సూచించారు. పీతలంటే ఇష్టం.. శీతల పానీయాలూ ఇష్టమే లు షిజెంగ్ తన పొదుపులో గణనీయమైన మొత్తాన్ని ఆహారం కోసం ఖర్చు చేస్తారు. ఆయన ఇద్దరు కుమారులు సంరక్షణ కోసం ఓ సహాయకురాలిని ఏర్పాటు చేశారు. ఆయనకు మంచి ఆకలి ఉంటుందని ఆమె చెబుతున్నారు. ఒక పూట భోజనంలో సగం గిన్నె అన్నంతో పాటు పళ్లెం నిండా పీతలను తినగలరని వెల్లడించారు.ఆయన ఇంట్లోని ఫ్రిజ్‌లో కోకాకోలా, స్ట్రైట్ ఎప్పుడూ ఉంటాయి. ఈ రెండింటినీ ఇష్టంగా తాగే ఆయనకు చల్లటి స్ట్రైట్‌లో కొన్ని చుక్కల వైట్ వైన్ కలిపి తాగడం మరింత ఇష్టం. పుచ్చకాయ, పియర్, మాండరిన్ వంటి తీపి పండ్లనూ ఇష్టంగా తింటారు.రాత్రి 8 గంటలకే నిద్ర.. ఉదయం 4 గంటలకు మెలకువ లు షిజెంగ్ రోజువారీ జీవనశైలిలో నిద్రకు ప్రత్యేక స్థానం ఉంది. సాయంత్రం 5 గంటలకల్లా రాత్రి భోజనం ముగిస్తారు. రాత్రి 8 గంటల సమయంలో నిద్రకు ఉపక్రమిస్తారు. తెల్లవారుజామున 4 గంటలకే మెలకువ వస్తుంది. అయితే, మరో రెండు గంటలపాటు మంచంపైనే ఉంటూ శరీరాన్ని సాగదీస్తూ విశ్రాంతి తీసుకుంటారు. ఉదయం 6 గంటలకు మంచం దిగుతారు. మధ్యాహ్నం కాసేపు నిద్రపోవడం కూడా ఆయన దినచర్యలో భాగమే. తన ఆరోగ్యం పట్ల ఆయన సంతృప్తిగా ఉన్నారు. గత ఏడాది జరిగిన ప్రమాదం నుంచి బాగానే కోలుకున్నానని చెబుతున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకునేంత చురుకుగా తన మనసు ఉందని పేర్కొన్నారు. జలుబు కూడా చాలా అరుదుగా వస్తుందని, రక్తపోటు తక్కువ స్థాయిలో ఉంటుందని తెలిపారు. వందేళ్లు దాటితే నెలకు రూ.10 వేలకుపైగా! లు షిజెంగ్‌కు పింఛను కూడా లభిస్తోంది. జెజియాంగ్ ప్రావిన్స్‌లో 100 ఏళ్లు దాటినవారికి నెలకు 800 యువాన్లు (సుమారు 120 అమెరికన్ డాలర్లు) అందిస్తారు. 90 నుంచి 99 ఏళ్ల మధ్య వయసున్నవారికి నెలకు 100 యువాన్లు ఇస్తారు. ఆయన ఆహారపు అలవాట్లు, నిద్ర వేళలపై సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కోకాకోలా తాగుతూ 101 ఏళ్లు బతకడం ఆరోగ్య నిపుణులకు నచ్చకపోవచ్చని ఓ నెటిజన్ సరదాగా వ్యాఖ్యానించారు. మరికొందరు ఆయన సంతోషంగా ఉండటం, క్రమబద్ధమైన నిద్ర అలవాట్లే దీర్ఘాయుష్షుకు కారణమై ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

కమలంలో ఎమ్మెల్సీ కుస్తీ.. రాంచందర్ రావుకే మొగ్గు?

మొదటిపేజీ తరువాయి

ఈ నివేదికలను బుధవారం రాష్ట్ర నాయక త్వానికి అందజేయ నున్నాయి.మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల స్థానానికి సుమారు 13 మంది, నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానానికి ఏడుగురు నేతలు పోటీలో ఉన్నారు. హైదరాబాద్ స్థానానికి రాంచందర్‌రావుతో పాటు పార్టీ అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్, డోకూరి పవన్‌కుమార్, గౌతమ్ రావు, శ్రీవర్ధన్ రెడ్డి వంటి నేతలు టికెట్ ఆశిస్తున్నారు. అయితే, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తన అనుచరుడైన పవన్‌కుమార్‌కు టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. మరోవైపు నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానాన్ని బీసీ అభ్యర్థికి కేటాయించాలనే యోచనలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ స్థానం కోసం పీఆర్‌టీయూ నేత భిక్షంగౌడ్, పుల్లారావు యాదవ్, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, కాసం వెంకటేశ్వర్లు తదితరులు పోటీ పడుతున్నారు.రాష్ట్ర నాయకత్వం కమిటీల నివేదికలను పరిశీలించి, ప్రతి స్థానానికి ముగ్గురి పేర్లతో ఒక జాబితాను సిద్ధం చేసి జాతీయ నాయకత్వానికి పంపనుంది. దసరా పండుగ తర్వాత తుది అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ వ్యూహం ప్రకారం, ఒక స్థానాన్ని ఓపెన్ కేటగిరీకి, మరొకటి బీసీ వర్గానికి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 2027లో ఎన్నికలు జరగనున్నాయి.

పండగ వేళ రాజకీయ నిరసనలతో వ్యాపారాలకు దెబ్బ.. రాహుల్‌కు వర్తక సంఘాల అల్టిమేటం!

మొదటిపేజీ తరువాయి

పండగల సీజన్‌లో రాజకీయ నిరసనల ప్రభావం వ్యాపారాలపై పడుతోందని దేశవ్యాప్తంగా పలు వర్తక, పారిశ్రామిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. 'ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో మార్కెట్లకు వెళ్లే దారుల్లో ఆంక్షలు, రహదారుల దిగ్బంధం వల్ల వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నాయి. నిరసనల విషయంలో పునరాలోచించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశాయి. వ్యాపార సంస్థలు, కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రధాని మోదీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జోక్యం చేసుకోవాలని కోరాయి. పండగ సీజన్‌పైనే ప్రభావం! ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, కేరళం రాష్ట్రాలకు చెందిన సంఘాలు అక్టోబర్ 12, 13 తేదీల్లో ఈ మేరకు లేఖలు రాశాయి. నవరాత్రులు, దసరా, దీపావళి, ఛత్ పూజ సమయంలో వ్యాపారాలు ఊపందుకుంటాయని గుర్తుచేశాయి. ఈ తరుణంలో నిరసనల వల్ల వినియోగదారుల రాక తగ్గితే చిన్న వ్యాపారులు, ఉద్యోగులు, రోజువారీ కూలీల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశాయి. రాజకీయాలకు వ్యాపారులు బలికావాలా? 'భారతీయ ఉద్యోగ్ వ్యాపార్ మండల్' ఢిల్లీ విభాగం, ఉత్తర్‌ప్రదేశ్ ఉద్యోగ్ వ్యాపార్ మండల్, 'ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా' తదితర సంఘాలు రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశాయి. రాజకీయ విభేదాలకు వ్యాపారులు ఆర్థిక మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి రాకూడని స్పష్టం చేశాయి. పండగల సమయంలో వీధి నిరసనలను విరమించి, చర్చలు, చట్టపరమైన మార్గాల ద్వారా తమ అభ్యంతరాలను వ్యక్తం చేయాలని సూచించాయి. ప్రధాని, సీజేఐకి వర్తక సంఘాల లేఖలు ప్రధాని మోదీతో పాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి 'జైపుర్ వ్యాపార్ మహాసంఘ్' లేఖలు రాసింది. మార్కెట్లలో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఢిల్లీలోని 'న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్', 'నై సడక్ ట్రేడర్స్ అసోసియేషన్', 'మయాపురి పారిశ్రామిక సంఘం' సహా పలు సంస్థలు కూడా మార్కెట్లకు రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని విజ్ఞప్తి చేశాయి. నిరసన హక్కుతో పాటు వ్యాపార హక్కులూ! 'ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్స్' (ఎఫ్ఏఐడీఏ), 'బెంగళూరు హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్' సైతం న్యాయపరమైన రక్షణ కోరాయి. మహిళా వ్యాపారులు, చిన్న పరిశ్రమలు, ఆహార ప్రాసెసింగ్ సంస్థల ఇబ్బందులనూ పలు సంఘాలు ప్రస్తావించాయి. కేరళంలోని 'కాలికట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ' కూడా మార్కెట్లు, రవాణా మార్గాలకు రక్షణ కల్పించాలని కోరింది. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన హక్కును గౌరవిస్తూనే, చట్టబద్ధమైన వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశాయి. ఖాన్ మార్కెట్‌లో 10-20 శాతానికే వ్యాపారం! ఢిల్లీలోని 'ఖాన్ మార్కెట్ ట్రేడర్స్ అసోసియేషన్' అధ్యక్షుడు సంజీవ్ మెహ్రా తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసుల బారికేడ్ల వల్ల వినియోగదారులు మార్కెట్‌కు చేరుకోవడం కష్టంగా మారింది. దీంతో సాధారణ స్థాయిలో 10-20 శాతం వ్యాపారమే జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అయితే నిరసనల వల్ల జరిగిన మొత్తం ఆర్థిక నష్టంపై స్వతంత్రంగా ధ్రువీకరించిన గణాంకాలు ఈ లేఖల్లో లేవు.

దేశం మొత్తం జంతర్ మంతర్‌గా మారుతుంది: కేంద్ర ప్రభుత్వంపై ప్రకాశ్ రాజ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

కానీ ఈ దేశ ప్రజల గొంతును అణచివేయలేరు. దేశం మొత్తం జంతర్ మంతర్‌గా మారుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజా స్వామ్య హక్కులను కాలరాసే చర్యల ను ప్రజలు సహించరని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటారని స్పష్టం చేశారు.గతంలో బెంగళూరులో జరిగిన సీజేపీ నిరసనలో తాను కూడా పాల్గొన్న విషయాన్ని ప్రకాశ్ రాజ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మాట్లాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఎలక్టోరల్ రోల్స్‌లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ కొంతకాలంగా ఆందోళనలు చేస్తోంది. ఇందులో భాగంగానే తాజా అరెస్టులు చోటుచేసుకున్నాయి.



తీహార్ జైలుకు వెళ్లిన సీజేపీ నేతలకు బాసటగా రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి

ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించినందున కస్టడీకి పంపినట్లు పోలీసులు తెలిపారు. వీరితో పాటు అరెస్టయిన అజింక్యా షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలయ్యారు.ఈ అరెస్టులపై రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "జంతర్ మంతర్ భారత ప్రజలది. దానిని మేం తిరిగి స్వాధీనం చేసుకుంటాం. విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, ఇండియా కూటమి.. అందరిదీ ఒకే లక్ష్యం. అదే పౌరుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అని పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు అరవింద్ కేజ్రీవాల్, ఎంకే స్టాలిన్, అభిషేక్ బెనర్జీ, ఆదిత్య థాకరే వంటి పలువురు విపక్ష నేతలు కూడా ఈ అరెస్టులను ఖండించారు. తమకు మద్దతు ప్రకటించినందుకు రాహుల్ గాంధీకి సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ధన్యవాదాలు తెలిపారు.



బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర హోంమంత్రి అనిత, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో షీనా నాయక్ ఆమెను ఆలయంలోకి ఆహ్వానించారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, పట్టువస్త్రాలు, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు.ఈ సరుంటూ ఆమె ముందుకు సాగారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరం

వైద్య నిపుణులతో ప్రత్యేక పరీక్షలు

జిల్లా కలెక్టర్ ప్రీతీక్ జైన్

ంగారెడ్డి, అక్టోబర్ 14, వార్త దీపిక న్యూస్ :

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం సంగారెడ్డిలో బుధ వారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొని అభినందించారు. నిత్యం పని వత్తిడి లో ఉండే జర్నలిస్టు లు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, కుటుంబాన్ని మంచిగా చూసుకోవాలని సూచించారు. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్, టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. సన్‌రైజ్ హాస్పిటల్, రథ సారథి దినపత్రిక సహకారంతో శిబిరం జరిగింది. టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్, జిల్లా అధ్యక్షులు బండారి యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర శాఖ గతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించింది అన్నారు. అదే స్ఫూర్తితో జిల్లా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి వికాసానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ ఎంతో గొప్ప ఆలోచనతో ఈ శిబిరాన్ని నిర్వహించింది అని అన్నారు. వారికి సన్ రైజ్ హాస్పిటల్, రథసారథి పత్రిక వారు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడంతో పాటు అందుబాటులో ఉన్న మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, చిన్న, పెద్ద దినపత్రికలు, కేబుల్ మీడియా, సామాజిక మాధ్యమాల ప్రతినిధులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. డి పి ఆర్ ఓ విజయలక్ష్మి అడిషనల్ డిపిఆర్ఓ ఏదుకొండలు, టి ఎన్ జీ ఓ సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు జావిద్, ప్రధాన కార్యదర్శి రవికుమార్



ఇతర నేతలు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, యాదవ రెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు. సన్ రైజ్ హాస్పిటల్ అధినేత స్వామి గౌడ్, రథసారథి ఎండి సంతోష్ గౌడ్ తో సాక్షి సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ బాల ప్రసాద్, ఆంధ్రప్రభ సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ రాజు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ప్రభాకర్,టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షుడు మతీన్ , మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్, ఎలక్ట్రాన్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్, కోశాధికారి సిద్ధూ జైన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి లక్ష్మణ్ ఉపాధ్యక్షుడు నజీర్,టీయూడబ్ల్యూజే ఐజేయూ నేతలు హిమాయత్, ఇర్ఫాన్, రాజేశ్వర్ ,దినేష్ నాయక్, శ్రీకాంత్, మహేష్ గౌడ్, కొండాపూర్ రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమీలాదేవికి "మహత్మ జాతీయ సేవారత్న పురస్కారం

హైదరాబాద్ బ్యూరో, అక్టోబర్ 14 వార్త దీపిక న్యూస్ :

ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో చందభట్ల ప్రమీలాదేవికి "మహాత్మ జాతీయ సేవా రత్న పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహాత్మా గాంధీ ఆశయాలు, జాతీయ సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పురస్కారం అందుకున్న చందభట్ల ప్రమీలాదేవిని పలువురు అభినందించారు.



రూ.80 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సంగారెడ్డి అక్టోబర్ 14, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 31వ, 11వ వార్డుల్లో సుమారు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి పనిచేస్తున్న మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌తో పాటు పాలకవర్గాన్ని అభినందించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సతీశ్ రెడ్డి, దశరథ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, తులసిరామ్, శ్రీశైలం, అస్వర్, రామచందర్ గౌడ్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





టీఎన్జీవోస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



సంగారెడ్డి, అక్టోబర్ 14, వార్త దీపిక న్యూస్ :

టీఎన్జీవోస్ సంగారెడ్డి పట్టణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ చైర్మన్ మహమ్మద్ జావిద్ అలీ, టీఎన్జీవోస్ కార్యదర్శి వేల్పూరు రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ ఎన్నికల కార్యక్రమానికి టీఎన్జీవోస్ అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసే విధంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పట్టణ టీఎన్జీవోస్ సంఘం అధ్యక్షులుగా యాదవరెడ్డి, కార్యదర్శిగా వెంకటేష్, అసోసియేట్ అధ్యక్షులుగా రమేష్, కోశాధికారిగా హైమద్ ఖాన్ ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా రాజు, సుజాత, నాగమణి, ప్రదీప్, జాయింట్ సెక్రటరీలుగా గోపాల్, పర్వీన్ బేగం, అజాం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రావణి ఎన్నికయ్యారు.సంఘం సభ్యులుగా వసీమ, హైమద్, కిరణ్, యాదయ్య, లావణ్య, లతా, పజిల్ హైమద్, అజయ్, మునవర్, ఇమ్రాన్ ఖాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా



నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, సంఘటిత శక్తిని మరింత బలోపేతం చేయడం నూతన కార్యవర్గం ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. ఉద్యోగులం దరినీ సమన్వయం చేసుకుంటూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఉద్యోగుల ఐక్యత, పరస్పర సహకారం, సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ, సంఘం అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్ కోశాధికారి శ్రీనివాస్, కృష్ణ, సుధామణి నాగేశ్వరరావు, మల్లికార్జున్, రషీద్, షరీఫ్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదలకు ఒక వరం సీఎం రిలీఫ్ ఫండ్

మండల పార్టీ అధ్యక్షులు నారాయణ



జహీరాబాద్, అక్టోబర్ 14, వార్త దీపిక న్యూస్ :

పేదలకు ఒక వరం లాంటిదని, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల బాదితులకుఖాషింపూర్ సుజాత రూ.17,500 వేలు, నరసింహ రెడ్డి రూ.60 వేలు, అల్లోల్ కుమ్మరి వెంకటయ్య రూ. 9వేలు, సుందరమ్మ రూ.8,500వేలు, అభిషేక్ రూ.24వేలు, మల్చేల్మా లక్ష్మీ రూ.48 వేలు, సప్న రూ. 44 వేలు, హోతి(బి) కార్తీక్ రూ.60వేలు, జైపాల్ రూ. 37,500వేలు, అమీనా బీ రూ.14వేలు, రాయిపల్లి (డి) జ్యోతి రూ.16,500వేలు, సత్వార్ ఆకాంక్ష రూ.39 వేలు, మొత్తం రూ.3,94,000లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సర్పంచ్ లు దాసరి



మచ్చేందర్, చెల్లా శ్రీనివాస్ రెడ్డి, ఎక్కెళ్ళి రాజు, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయా గ్రామాలకు వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ గ్రామాల సర్పంచ్ లకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ జగదీష్,మాజి ఎంపీటీసీ లు మెయిన్,ఇస్మాయిల్, గ్రామాల పార్టీ అధ్యక్షులు ఆనందం, సయీద్, మైనారిటీ సెల్ అధ్యక్షులు వాహీదుద్దీన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, సర్పంచ్ అభ్యర్థి సాదిక్ సర్వార్ హోతి బి ఉప సర్పంచ్ విష్ణు, అల్లోల్ ఉప సర్పంచ్ బుజ్జమ్మ నాయకులు ప్రభాకర్, అనిల్, సమర్థ్ సాబ్,రాచన్న,ప్రశాంత్, వార్డు మెంబర్ లు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల జగ్గారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మల్లన్న పాటీల్

కోహీర్, అక్టోబర్ 14, వార్త దీపిక న్యూస్ :

స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఆత్మీయ కలయిక చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన టీజీఐఐసీ చైర్‌పర్సన్, మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి నిర్మల జగ్గారెడ్డిని కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి. సువర్ణ మల్లన్న పాటీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూజా కార్యక్రమంలో భాగంగా నాయకులు, యూనియన్ ప్రతినిధులు ఒకచోట చేరి పరస్పరం మర్యాద పూర్వకంగా పలకరించుకున్నారు. దీంతో కార్యక్రమ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు ఆత్మీయత వెల్లివిరిసింది. స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని పూజల్లో భాగస్వాములయ్యారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. కార్యక్రమానికి హాజరైన నాయకులు పరస్పర పరిచయాలు, పలకరింపులతో ఆత్మీయతను పంచుకున్నారు. కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లన్న పాటీల్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డిని కలవడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది. రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో నాయకులు పరస్పరం కలుసుకోవడం ద్వారా పరిచయాలు, సంబంధాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమం ఆధ్యాత్మికతకు వేదికగా నిలవడంతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నాయకులు కలుసుకునే సందర్భాన్ని కల్పించింది.



TGTEL/26/A5513
వార్త దీపిక

నీలం మధు ముదిరాజ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

జహీరాబాద్ ఎన్ఎంఆర్ యువసేన అధ్యక్షుడు బొయిని రవి

జహీరాబాద్, అక్టోబర్ 14, వార్త దిపీక న్యూస్ :



తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటాలో ఖాలీగా ఉన్న ఎమ్మెల్సీ పదవి బిసి సామాజిక వర్గానికి చేందిన మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ కు బిసి కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలని ఎన్ఎంఆర్ యువసేన జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బొయిని రవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ లను గుర్తించి ముదిరాజ్ సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆవకాశం కల్పించాలని కోరారు. నీలం మధు ముదిరాజ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పెద్దలు ఎమ్మెల్సీ స్థానం కల్పించాలని కోరారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై పొరాటం చేస్తూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా శ్రమిస్తూ, అన్నా అంటే నేనున్నానంటూ నాయకుడు నీలం మధు ముదిరాజ్ అని గుర్తు చేశారు. బిసిలకు రాజకీయంగా అధిక ప్రధాన్యత కల్పించాలని కోరారు.

బాబా నగర్ లో రూ. 48 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జహీరాబాద్, అక్టోబర్ 14, వార్త దిపీక న్యూస్ :

ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించే దిశగా జహీరాబాద్ మున్సిపాలిటీ ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగా 6వ వార్డు బాబా నగర్ రంజోల్ లో రూ. 48 లక్షల వ్యయం తో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అభివృద్ధిలో రహదారులు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే రహదారులు సక్రమంగా ఉంటే ప్రయాణం సులభతరం అవడంతో పాటు స్థానిక ప్రజలకు అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వార్డుల వారిగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ఆయా వార్డుల కౌన్సిలర్ల సూచనల మేరకు అందుబాటులో ఉన్న నిధులు మరియు ప్రాధాన్యతల ఆధారంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పనిచేస్తుందని, పట్టణ అభివృద్ధిలో ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకుంటూ ముందుకు సాగుతామని చైర్మన్ పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు.రూ. 48 లక్షల వ్యయం తో బాబానగర్ రంజోల్ లో సీసీ రోడ్డు నిర్మాణ



పనులకు శ్రీకారం చుట్టడం స్థానిక అభివృద్ధిలో భాగంగా నిస్తుందని, పనులు పూర్తయిన అనంతరం ఆ ప్రాంత ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందుబాటులోనికి రానున్నాయని పేర్కొన్నారు.బాబానగర్ లో సిసి రోడ్డు పనులు ప్రారంభం కావడంతో స్థానిక కౌన్సిలర్ జనాభాయి, పట్టణ అధ్యక్షుడు నరేష్ గౌడ్, వార్డు ప్రజలు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, డీఈ మహేష్, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు..

జీవామృతం, నీమాస్త్ర, అగ్నాస్త్ర, బ్రహ్మాస్త్ర తయారీపై రైతులకు అవగాహన...

వార్త దిపీక న్యూస్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఇస్గాం పరిధిలోని దుర్గానగర్ గ్రామపంచాయతీ విలేజ్ సంబర్ 05లో జల్జీవికా ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం, ప్రకృతి ఆధారిత సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవడం, వాటిని పంటలకు ఎలా వినియోగించుకోవాలో రైతులకు వివరించారు.కార్యక్రమంలో భాగంగా జీవామృతం తయారీ విధానం, దాని ఉపయోగాలు గురించి రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. అలాగే పంటల్లో సేంద్రియ పద్ధతులను ప్రోత్సహించే నీమాస్త్ర, అగ్నాస్త్ర, బ్రహ్మాస్త్ర వంటి సహజ ద్రావణాల తయారీ విధానం, వాటి వినియోగంపై కూడా అవగాహన కల్పించారు. రైతులు స్థానికంగా లభించే సహజ వనరులను ఉపయోగించుకుని సేంద్రియ ఎరువులు, సహజ ద్రావణాలను తయారు చేసుకోవడం ద్వారా వ్యవసాయంలో సేంద్రియ పద్ధతులను ప్రోత్సహించవచ్చని కార్యక్రమ నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు, గ్రామ రైతులు పాల్గొనగా, జల్జీవికా సభ్యులు మీనాతి, శ్రీనివాస్, శివకృష్ణ, కిషోర్ పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.



వీరంపాలెం బాలా త్రిపుర సుందరి పీఠంలో అత్యంత వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు

కూష్మాండాదేవి అలంకరణలో బాలాత్రిపుర సుందరి

వార్త దిపీక న్యూస్ :

తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో దేవీ శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం అమ్మవారు కూష్మాండాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ల వెంకటరమణ శాస్త్రి ఆధ్వర్యంలో బీజాక్షరాలతో విశేష పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడంతోపాటు అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. సంతాన సౌభాగ్యానికి కూష్మాండాదేవి ఆరాధన పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ల వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ కూష్మాండాదేవి స్వరూపం అత్యంత విశిష్టమైనదని తెలిపారు. సంతానాభివృద్ధి, ఐశ్వర్య ప్రాప్తికి అమ్మవారి ఆరాధన విశేష ఫలదాయకమని చెప్పారు. సంతానం వృద్ధిలోకి రావాలని, మంచి గుణగణాలతో ఎదగాలని, తల్లిదండ్రులు, పిల్లల మధ్య చక్కటి సత్సంబంధాలు నెలకొని కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకునే వారు కూష్మాండాదేవిని భక్తితో ఆరాధించాలని సూచించారు. కుటుంబంలో ఆనందం, ప్రశాంతత వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించడం శ్రేయస్కరమని వివరించారు.



లాభాలకు కాంగ్రెస్ ప్రభుత్వం కోత

- వాస్తవ లాభాలు దాచిపెట్టి కార్మికులకు అన్యాయం
- రూ.59 వేల కోట్ల బకాయిలు చెల్లించకుంటే బొగ్గు సరఫరా నిలిపివేత దిశగా ఉద్యమం
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హెచ్చరిక

వార్త దిపీక న్యూస్ :

సింగరేణి కార్మికుల కష్టార్జితానికి న్యాయమైన వాటా కల్పించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవ లాభాలను ప్రకటించకుండా కార్మికులకు అన్యాయం చేస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కార్మికుల శ్రమతో వేల కోట్ల ఆదాయం ఆర్జిస్తున్న సంస్థలో, లాభాల వాటాను గత ఏడాది ఇచ్చిన 34 శాతానికే పరిమితం చేయడం కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోందని విమర్శించారు. బుధవారం కొత్తగూడెం శేషగిరి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెల్లడించకుండా కేవలం రూ.1,754 కోట్ల లాభాలనే ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొన్నారు. గత ఏడాది ఇచ్చిన 34 శాతం లాభాల వాటానే ఈ ఏడాది కూడా కొనసాగించడం ద్వారా కార్మికులకు అదనంగా ఒక్క శాతం కూడా పెంచలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల చెమటోడ్చి సాధించిన లాభాల్లో న్యాయమైన వాటా ఇవ్వాల్సింది పోయి లాభాల లెక్కలనే ప్రశ్నార్థకం చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. లాభాల వాటా నిర్ణయించే ముందు గుర్తింపు సంఘంతో చర్చించాల్సిన బాధ్యత యాజమాన్యానికి ప్రభుత్వానికి లేదా..? అని ఏఐటీయూసీ నాయకులు ప్రశ్నించారు. గుర్తింపు సంఘాన్ని సమావేశానికి పిలిస్తే వాస్తవ లాభాలపై ప్రశ్నలు ఎదురవుతాయని కార్మికులకు వాటా శాతం పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే సంప్రదింపులకు దూరంగా పెట్టారని ఆరోపించారు. సింగరేణి ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో మాత్రమే చర్చించి లాభాల వాటాను ప్రకటించడం కార్మికుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చినట్లుగా ఉందన్నారు. సింగరేణి సంస్థకు జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నప్పటికీ వాటిని వసూలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ధ్వజమెత్తారు. ఒకవైపు సింగరేణి కార్మికులకు లాభాల వాటా పెంచకుండా కోత విధిస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు సంస్థకు రావాల్సిన భారీ బకాయిలపై మాత్రం ప్రభుత్వం స్పందించడం లేదని సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.



ఈ బకాయిల వసూళ్ల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విద్యుత్ సౌధ ముట్టడి చేపట్టామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కను, ఆయన ప్రిన్సిపల్ సెక్రటరీని పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసినా స్పందన రాలేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్లను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తాం. అవసరమైతే జెన్‌కో, ట్రాన్స్‌కోకు బొగ్గు సరఫరా నిలిపివేసే దిశగా ఉద్యమాన్ని తీసుకెళ్తాం అని వారు హెచ్చరించారు. సమ్మె నోటీసులో పేర్కొన్న 24 డిమాండ్లపై ఒప్పందం కుదిరినా వాటి పరిష్కారంలో ఒక్కో డిమాండ్‌ను పరిష్కరిస్తూ మిగిలిన సమస్యలను కూడా త్వరగా పరిష్కరిస్తామని యాజమాన్యం తెలిపిందని అన్నారు. ఒప్పందంలోని అన్ని డిమాండ్లను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని కోరారు. సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించి కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. అలాగే సింగరేణి ప్రాంతాల్లోనే సీఎస్ఆర్ నిధులను వినియోగించి స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్మికుల శ్రమతో సంస్థ లాభాలు ఆర్జిస్తూ అదే కార్మికులకు న్యాయమైన వాటా ఇవ్వడంలో వెనుకడుగు వేయడం అన్యాయమని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిల వసూలు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులను చైతన్యపరిచి ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని స్పష్టం చేశారు. కార్మికుల హక్కులను విస్మరిస్తే చూస్తూ ఊరుకోబోమని సింగరేణి ప్రయోజనాల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్.వి.రమణమూర్తి, జక్కుల గట్టయ్య, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, నాగయ్య, పిట్ కార్యదర్శిలు నరేష్, కమల్, నాయకులు బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లాలో 27 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

మొత్తం స్థానాలలో మహిళలకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ అధికారికంగా సమగ్ర నోటిఫికేషన్ విడుదల

వార్త దిపీక న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994 ప్రకారం ఏలూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా జిల్లాలో అత్యంత కీలకమైన 27 జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జెడ్పీటీసీ) మరియు 27 మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పదవుల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. వెట్రిసెల్వి బుధవారం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేశారు.ఈ రిజర్వేషన్ల ప్రకటనతో ఏలూరు జిల్లా రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి రగులుకుంది. ఏ మండలం ఏ వర్గానికి రిజర్వ్ అయింది? తాము పోటీ చేయడానికి అవకాశం ఉందా లేదా అని ఆశావహులు ఆరా తీస్తున్నారు. మొత్తం స్థానాల లెక్కలు: జిల్లాలోని మొత్తం 27 జెడ్పీటీసీ మరియు 27 ఎంపీపీ స్థానాలను అన్ని వర్గాల వారికి కింది విధంగా కేటాయించారు: షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ): మొత్తం 4 స్థానాలు (2 మహిళలకు, 2 జనరల్) షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ): మొత్తం 6 స్థానాలు (3 మహిళలకు, 3 జనరల్) వెనుకబడిన తరగతులు (బీసీ): మొత్తం 3 స్థానాలు (1 మహిళకు, 2 జనరల్) ఓపెన్ కేటగిరీ (అన్ రిజర్వుడ్): మొత్తం 14 స్థానాలు (7 మహిళలకు, 7 జనరల్) మొత్తం కేటాయింపు : మొత్తం 27 స్థానాలకు గాను సరిగ్గా 13 స్థానాలను మహిళలకు, 14 స్థానాలను జనరల్ కి కేటాయించారు. 1 . జెడ్పీటీసీ పదవుల పూర్తి వివరాలు (ఏ మండలం ఎవరికి ?): ఎస్టీ (మహిళలు): వేలేరుపాడు, జీలుగుమిల్లి ఎస్టీ (జనరల్): బుట్టాయిగూడెం, చింతలపూడి ఎస్సీ (మహిళలు): జంగారెడ్డిగూడెం, కుక్కునూరు, టి. నర్సాపురం ఎస్సీ (జనరల్): అగిరిపల్లి, చాట్రాయి, పెదపాడు బీసీ (మహిళలు): నూజివీడు బీసీ (జనరల్): దెందులూరు, ఏలూరు ఓపెన్ కేటగిరీ (మహిళలు): ద్వారకా తిరుమల, కామవరపుకోట, లింగపాలెం, ముసునూరు, నిడమర్రు, పెదవేగి, పోలవరం ఓపెన్ కేటగిరీ (జనరల్): భీమడోలు, కైకలూరు, కలిదిండి, కొయ్యలగూడెం, మండవల్లి, ముదినేపల్లి, ఉంగుటూరు 2. మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పదవుల పూర్తి వివరాలు (ఏ మండలం ఎవరికి?): ఎస్టీ (మహిళలు): వేలేరుపాడు, జీలుగుమిల్లి ఎస్టీ (జనరల్): బుట్టాయిగూడెం, కుక్కునూరు ఎస్సీ (మహిళలు): చింతలపూడి, ద్వారకాతిరుమల, ముసునూరు ఎస్సీ (జనరల్): కామవరపుకోట, లింగపాలెం, పెదవేగి బీసీ (మహిళలు): కలిదిండిబీసీ (జనరల్): కైకలూరు, మండవల్లి ఓపెన్ కేటగిరీ (మహిళలు): పోలవరం,



భీమడోలు, చాట్రాయి, ఏలూరు, కొయ్యలగూడెం, ముదినేపల్లి, ఉంగుటూరు ఓపెన్ కేటగిరీ (జనరల్): అగిరిపల్లి, దెందులూరు, జంగారెడ్డిగూడెం, నిడమర్రు, నూజివీడు, పెదపాడు, టి.నర్సాపురం

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984